తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
23 మార్చి 2024
పేజీలు : 08



Follow :

# శిథిలావస్థలో....

*శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 637 జవహార్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మెషిన్ క్రింది 24 బ్లాక్ లల్లో ఒక్క బ్లాక్లో 16 చొప్పున 384 గృహాలను నిర్మించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో ఫేస్ 1, ఫేస్ 2, ఫేస్ 3లలో నిర్మాణాలు చేపట్టారు.*

2

## జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెవెన్యూ మెషిన్ గృహాలు

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన పట్టించుకోని ప్రభుత్వం



# ఎన్నికల కోడ్‌ను గౌరవిస్తూ పకడ్బందీగా అమలు చేయాలి

### సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి స్పష్టీకరణ

2





# డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

### 9కోట్ల విలువైన నిషేధిత మెపీడ్రిన్ డ్రగ్స్ స్వాధీనం

### సిగరెట్లలో పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి ) :

ఇటీవల కాలంలో నిషేధిత డ్రగ్స్ సరఫరాపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేసిన అధికారులు నకిలీ మందులు తయారు చేస్తూ విక్రయిస్తున్న గోడౌన్‌లపై దాడులు నిర్వహించి మందులను సీజ్ చేస్తున్నారు. తాజాగా నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న కంపెనీపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ శివారులో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 9 కోట్ల రూపాయల విలువు చేసే డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం అందింది. వెంటనే ఇంటర్ పోల్ సహాయంతో

మిగితా 2లో



# కాంగ్రెస్‌లోకి జిహెచ్ఎంసీ మేయర్?

## *దీపాదాస్ మున్షీతో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి భేటీ!*

- హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్
- ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్
- ఇటీవలే రేవంత్ రెడ్డిని కలిసిన విజయలక్ష్మి
- పార్టీకి రావాలని ఆహ్వానించిన దీపాదాస్, వేం నరేందర్





హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి ) :

లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారింది. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఆమె హస్తం గూటికి వెళ్తారా? అనే సస్పెన్స్ నెలకొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తోంది. అలాగే హైదరాబాద్ సిటీ నాయకులపై దృష్టి సారించింది. దీంతో, తాజాగా జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మితో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మేయర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో, ఆమె నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరాలని దీపాదాస్ మున్షీ ఆహ్వానించారు. కార్యకర్తలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతాను. వారి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటాను. రెండుసార్లు నన్ను గెలిపించిన కార్యకర్తలకు చెప్పకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోను అని కామెంట్స్ చేశారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలు వేగవంతం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ, అసంతృప్త నేతలను టార్గెట్ చేసి హస్తం గూటికి తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కాంగ్రెస్ గూటికి ప్రతిపక్ష పార్టీలోని సీనియర్ నేతలు, అంతకుముందు కాంగ్రెస్‌ను వీడిన నేతలు హస్తం గూటికి చేరుతున్నారు.

# ఎన్నికల కోడ్‌ను గౌరవిస్తూ పకడ్బందీగా అమలు చేయాలి



**శేరిలింగంపల్లి, మార్చి 22(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 15వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి వెల్లడించారు. ఈ మేరకు 2024 లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని సిపి నేతృత్వంలో రెవెన్యూ, ఎక్సైజ్, జిహెచ్ఎంసి, కమర్షియల్ టాక్స్ మరియు ఇతర ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం ఆయన ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి హాలో అంశాలపై కీలకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు జాతీయస్థాయికి సంబంధించినవి కాబట్టి, తప్పకుండా ప్రభుత్వ యంత్రాంగాలు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికల సజావుగా నిర్వహించేలా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా అక్రమ మద్యం, అక్రమ డబ్బు, గాంజా, ప్రమాదకర మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, విలువైన ఆభరణాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితర ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశంపై నిశితంగా దృష్టిని సారించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రభుత్వ యంత్రాంగ వ్యవస్థలు పనిచేస్తాయని సైబరాబాద్ సిపి ధీమాను వ్యక్తం చేశారు. రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్స్ ఉపయోగించే విధానం, ఉద్యోగులకు ఆయా జిల్లాల పరిధిలో సకాలంంగా పోస్టల్ బ్యాలెట్లు అందేలా ప్రత్యేక కార్యాచరణను చేపట్టబోతున్నట్లు వారు తెలిపారు. ఆన్ లైన్ లో పొందుపరిచిన ఓటర్ కార్డ్ ఆధారిత సమాచారంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు విడుదల చేయడం జరుగుతుందని, 10 రోజుల సమయం ఇచ్చి ఉద్యోగులచే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను నమోదు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్షన్ విధులలో పాల్గొనే వారికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో విధులను నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులంతా తమ దగ్గరలోని ఎన్నికల వోటింగ్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోటూరి, మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ జి. వినీత్, బాలనగర్ డిసిపి టి. శ్రీనివాసరావు, మేడ్చల్ డిసిపి నితికా పంత్, శంషాబాద్ డిసిపి కె. నారాయణ, శంషాబాద్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, రాజేంద్రనగర్ డిసిపి భూపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ అధికారి షేక్ ఫయాజుద్దీన్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యజమాని నమ్మించి రూ.18,80,000 లక్షలతో ఉడాయించిన వ్యక్తి అరెస్ట్

**రాజేంద్రనగర్, మార్చి 22 (జనం సాక్షి) :** యజమాని వద్ద నమ్మకంగా డ్రైవింగ్ చేస్తూ నమ్మించి రూ.18,80,000 లక్షల నగదుతో ఉడాయించిన నిందితుని సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని అత్తాపూర్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పర్యవేక్షణలో జరుగగా, రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ ఏ సి పి పి టి. శ్రీనివాస్ లు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి ఇబ్రహీం బాగ్ కు చెందిన జొన్న వీరాంజనేయులు (65) స్టీల్ వ్యాపారం చేస్తూండగా అతని వద్ద డ్రైవర్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తోపుదుర్తి (బొగ్తేనేపల్లి గ్రామం) గ్రామం, రాప్తాడు మండలం, అనంతపురం జిల్లా వాసి గొర్ల శశి కుమార్ రెడ్డి (28) విధులు నిర్వహించేవాడు.తన యజమాని ఐన వీరాంజనేయులు వ్యాపారం నిమిత్తం తేదీ 5-3-2024 న ఒక రిటైలర్ వ్యాపారం నుంచి రూ.18,80,000 లక్షల నగదు తీసుకొని బ్యాంకులో డిపాజిట్ చేయమని కోరాడు. నిందితుడు గొర్ల శివకుమార్ రిటైలర్ వద్ద నుంచి డబ్బులు సేకరించి అధిక మొత్తంలో డబ్బును చూసి యజమానిని మోసం చేయాలని డబ్బుతో ఉడాయించాలని అనుకున్నాడు. వెంటనే తన ఫోన్ స్విచాఫ్ చేసి అక్కడి నుంచి పారిపోయాడు. యజమాని ఫిర్యాదుతో మోసగించిన మొత్తంలో కొంత భాగాన్ని తన విలాసవంతమైన వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేశాడు. నిందితుడు నేరపూరితమైన నమ్మకద్రోహంతో మోసం చేయడంపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పట్టుకుని సెక్షన్ 408, 420 కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.నిందితుని వద్దనుండి నికర నగదు రూ. 15,61,000 లక్షలు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేయించడంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, బాలకృష్ణ లను ప్రశంసించారు. త్వరలో రివార్డులు అందజేస్తామన్నారు.

## కరెంటు ఏ.ఇ రాజేష్ బాబు ఆఫీసులో లంచం



**మొయినాబాద్, 22,(జనం సాక్షి):** చిలుకూరులో పోచమ్మ దేవాలయానికి కరెంటు స్తంభం తొలగించుటకు కరెంటు ఏఈ రాజేష్ బాబు కిందిస్థాయి సిబ్బందులు 1,60,000 డిమాండ్. మండల పరిధిలోని చిలుకూరులో ఉన్న పోచమ్మ దేవాలయానికి కరెంటు స్తంభం జరపడానికి ఏఈ సంప్రదించిన భక్తుడు బండారి ప్రతాపరెడ్డి నీ గత నెల రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తున్న కరెంటుఏఈ రాజేష్ బాబు కింది స్థాయి ఇబ్బందులు లక్షా అరవై రూపాయలు డిమాండ్ చేశారు వివరాల్లోకి వెళితే చిలుకూరు గ్రామంలో పోచమ్మ అమ్మవారి నూతన గుడి నిర్మాణంలో భాగంగా గుడికి అనుకోని ఉన్న విద్యుత్ స్థంభం మరియు విద్యుత్ తీగల తొలగింపులో మండల ఏఈ రాజేష్ బాబుకు ఎన్నిసార్లు విన్నవించిన లాభం లేకుండా పోయింది కాంట్రాక్టర్ గారితో కూడా ఇదే విషయంలో ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు ఏఈ రాజేష్ బాబుఇంకా కాంట్రాక్టర్ ఇబ్బందులు ఇద్దరు కుమ్మకై లంచం లక్షా 50 వేలు రూపాయలు భక్తుడు ప్రతాపరెడ్డిని డిమాండ్ చేస్తున్నారు దీంతో మీడియాని ఆశ్రయించినరుఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరసింహ గౌడ్ , మాట్లాడుతూ సమస్యకు త్వరగా పరిష్కారం చూపి సంబంధిత లంచగొండి అధికారులను విధుల నుండి తప్పించాలని కోరారు లేనిచో ఏఈ ఆఫీసు ముట్టడిస్తామని ఆందోళన వ్యక్తం చేశారు మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ ముదిరాజ్ , యాదయ్య గౌడ్,సుభాష్ గౌడ్ , బాలరాజ్ గౌడ్ ,మల్లేష్ గౌడ్, విక్రం రెడ్డి ,యాదగిరి యాదవ్ , నవీన్ ముదిరాజ్, గ్రామస్తులంతా ఆందోళనకు దిగారు

## ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం



**ఎల్బీనగర్, మార్చి22, (జనం సాక్షి) :** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జల మండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ డివిజన్ 10/ఏ సరూర్నగర్ సెక్షన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సరూర్నగర్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ డి జి యం జే సరిత లు విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలమండలి ఆధ్వర్యంలో నగరవాసులకు సరిపడా నీటిని సమృద్ధిగా అందించడం జరుగుతుందన్నారు వేసవి తాపానికి పక్క రాష్ట్రాలలో ఏర్పడుతున్న నీటి కొరతను దృష్టిలో పెట్టుకొని మనం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అందుకోసం ప్రతి ఒక్కరూ నీటి వృధాను అరికట్టేలా కృషి చేయాలన్నారు ఇంకుడు గుంతలను నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలన్నారు అవగాహన కార్యక్రమంలో జల సంరక్షణ పై భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టవలసిన విధానాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా బ్రోచర్ ఇనాగరేషన్ ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ కోఆర్డినేటర్స్ టి శివకృష్ణ ఎన్ జయ సూర్య, పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ఇ వెంకటేశం, అనిత, శ్రీనివాస్, మాధవి లక్ష్మి, భాగ్యమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపు 90 కిలోల మెపిడ్రిన్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న కస్తూరి రెడ్డి నల్లపొడిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కొంత వరకు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ పట్టుబడటంపై డ్రగ్ కంట్రోల్ అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేశామని తెలిపారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉందని కమలహాసన్ రెడ్డి వెల్లడించారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి పదేళ్ల నుండి విదేశాలకు, బయటకు సప్లయి చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగర శివారు ఐడిఎ బల్లారంలో డ్రగ్స్ తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయం పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి 90 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పదేళ్ల నుంచి డ్రగ్స్‌ను తయారుచేసి విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అధికారులు తెలిపారు.


## శిథిలావస్థలో జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మెషిన్ గృహాలు

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన పట్టించుకోని ప్రభుత్వం**



**శంషాబాద్, మార్చి 22 (జనంసాక్షి ) :** నిర్మాణం చేపట్టి 15 సంవత్సరాలు పూర్తయిన గృహాలను లబ్ధిదారులకు చేరవేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యా, నేడు ఆ గృహాలు బూతు బంగ్లాలుగా మారాయని అని పలు పార్టీకి సంబంధించిన నాయకులు విమర్శిస్తున్నారు.
బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా లబ్ధిదారులకు ఇవ్వలేకపోవడంతో జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ క్రింద గృహాలు శిథిలవస్థకు చేరాయి. గృహాలు ఎప్పుడు కూలి కింద పడతాయో అని భయంతో గృహాల్లో నివసించడానికి భయపడుతున్నారు. ప్రభుత్వ ఖజానా నుంచి కోట్ల రూపాయలు వృధా అయ్యాయి తప్ప నివాసయోగ్యానికి నోచుకోలేదు. నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతున్న జోహార్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ గృహాలు. పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ఒక్క లబ్ధిదారునికి జవహార్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ గృహాలు ఇవ్వలేకపోవడంతో గృహాలు శిథిలవస్థ చేరి పెచ్చులూడి పడుతున్నాయని స్థానికులు పాపోతున్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గృహాలను మరమ్మత్తులు చేసి లబ్ధిదారుకు ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వాలు మొదలుపెట్టిన స్కీం లను వచ్చే ప్రభుత్వలు కొనసాగించే విధంగా ఉండాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించి జవహార్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మెషిన్ గృహాలను మరమ్మత్తులు చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు.

## ఆర్టీసీ బస్సును బైకుతో ఢీకొని ఓ విద్యార్థి మృతి



**వికారాబాద్ రూరల్ మార్చ్ 22 (జనం సాక్షి)**
ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లాలోని నవాబుపేట మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆర్గతల గ్రామానికి చెందిన కే కార్తీక్ 14 నవాబుపేట జిల్లా పరిషత్ పాఠశాలకు రోజు మాదిరిగా వెళ్లాడు పాఠశాల సమయంలో పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి తన మోటార్ సైకిల్ ఇచ్చి కార్తీక్ అనే విద్యార్థికి మంచినీళ్లు వాటర్ బబుల్ తెమ్మని ఇచ్చాడు ఇతనితోపాటు అదే గ్రామానికి చెందిన వడ్డే వేణును కూడా అతని వెంట పంపించాడు ఇదే క్రమంలో ఇద్దరు విద్యార్థులు మంచినీటి కోసం వెళ్లి శంకర్పల్లి నుంచి వికారాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సు ఏపీ 29 జెడ్ 1324 తన మోటార్ సైకిల్ తో ఢీకొన్నాడు కార్తీక్ కు బలమైన గాయాలు వడ్డే వేణుకు స్వల్పగాయాలు తగిలాయి ఇద్దరినీ స్థానికుల సహాయంతో వికారాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ కార్తీక్ మృతి చెందినట్లు తెలిపారు. వడ్డే వేణుకు స్వల్ప గాయాలు కావడంతో తన గ్రామానికి తరలించారు కాగా పాఠశాల సమయంలో మంచి నీళ్ల కోసం పంపించడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారు. మృతుడి తండ్రి వెంకటయ్య లక్ష్మి లకు కీర్తన ఇద్దరు సంతానం కలదు అందులో కార్తీక్ మృతి చెందడంతో తల్లి రోదనలు మిన్నంటాయి ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మేడ్చల్‌లో బీఆర్ఎస్ బలంగా ఉంది

**మల్కాజిగిరి ఎంపీ పార్టీ అభ్యర్థి పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి**



**మేడిపల్లి (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అద్వర్యంలో నిర్మహించిన బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మలారెడ్డి పాల్గొని కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. మల్కాజ్గిరి పార్లమెంటులోని ఏడు శాసనసభ నియోజకవర్గాలలో మొత్తం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల మేయర్లు, నాయకులు ఉన్నారని గుర్తుచేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్‌ను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిపి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత మేయర్, పాలకవర్గానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీ.ఆర్.ఎస్ పార్టీ బలంగా ఉందన్నారు. ప్రత్యర్థులకు కనీసం క్యాడర్ లేదు, నాయకుడు లేడు, బూత్ ఏజెంట్ కూడా లేడని ఎద్దేవా చేసారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గమైన మల్కాజిగిరి పార్లమెంట్ కు బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారి టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితంలో అనేక సేవా కార్యక్రమాలతో ముడిపడి ఉందని, మరింత సేవ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. మల్కాజిగిరి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజక వర్గంతో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేష న్‌ను అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... కేసిఆర్,కేటిఅర్, మాజీమంత్రి మల్లారెడ్డి నాయక త్వంలో తెలంగాణను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తన చారిటీ ట్రస్ట్ ద్వారా నిరుపేద లకు అనేక సేవలు అందిస్తున్నారని కొనియా డారు. కాబట్టి ఇలాంటి నాయకున్ని ఎన్నుకుంటే ప్రజలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుబాష్ నాయక్,మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,కో ఆప్షన్ ఇర్ఫాన్, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి,లేతాకుల రఘుపతి రెడ్డి,బండారి రవీందర్,బండి సతీష్ గౌడ్, చెరుకు పెంటయ్య, ఏనుగు మనోరంజన్ రెడ్డి,బండి శ్రీరాములు, జావీద్ ఖాన్, బీ.ఆర్.ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, మల్లం వెంకటేష్ గౌడ్,పింగళి జోగిరెడ్డి,శ్యామల నరసింహ,పులగుర్ల జంగారెడ్డి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంట్‌పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం : మల్లారెడ్డి



**మేడిపల్లి (జనంసాక్షి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరిలో జెండా ఎగురవేసేది మనమే అని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున బొడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పరిచయ కార్యక్రమం సభకు ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాగిడి మాట్లాడుతూ.. ఈకార్యక్రమంలో మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, పార్టీ కార్యదర్శి మీసాల కిష్ణ, కార్పొరేటర్లు, యువజన విభాగ నాయకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తల్లి పిల్లల ఆరోగ్య రక్షణకు కృషి

**అంగన్వాడీ టీచర్ అనురాధ**

**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** తల్లి పిల్లల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తుర్కపల్లి అంగన్వాడీ టీచర్ అనురాధ అన్నారు. శుక్రవారం వారం పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమావేశం నిర్వహించారు. శ్రీమంతాలు, అన్న ప్రాసన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం అనితా, డాక్టర్ సుజన,అంగన్వాడీ టీచర్ అనురాధ, ఆశ వర్కర్ సంతోష పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తలు కావాలి

**పైళ్ల ప్రభాకర్ రెడ్డి**

**మేడిపల్లి (జనంసాక్షి) :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మరింత ఉత్సహంతో పనిచేసి మన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిఎంసిబిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. అధికారంలో మన పార్టీ లేదని భావించకుండా రెట్టింపు ఉత్సహంతో పని చేయాలన్నారు. 100రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించాడు. ప్రజలను అయోమయంలో చేసుడులో కాంగ్రెస్ పార్టీ దిట్టా అని అందుకే ప్రజల దగ్గరకు వెళ్లి మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలపాలని కోరారు.




# సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యనే ఉంటా



**రాజేంద్రనగర్, మార్చి22 (జనంసాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత 4 సంవత్సరాలుగా మేయర్‌గా కార్పొరేషన్ అభివృద్ధిలో పాలుపంచుకున్న నాతోటి నాయకులకు, అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా, లేకున్నా ఎప్పటి లాగానే,నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై అధికారులతో చర్చించి వారి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

# ప్రకృతిని స్వంత సంపదగా భావించాలి

**కె రాజిరెడ్డి**



**దోమ మార్చ్ 22(జనం సాక్షి) :** ప్రకృతిని స్వంత సంపదగా భావించి భవిషత్తు తరాలకు స్ఫూర్తిగా నిలవాలని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షుడు కె రాజిరెడ్డి ఒక ప్రకటన లో కోరారు. శుక్రవారం ప్రపంచ జల దినోత్సవము పురస్కరించుకొని నీటిని వ్యవసాయ పారిశ్రామిక ఇళ్ళలో వాడుకునే నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రకృతిలో ఒక ముఖ్య భాగం నీరు రోజు రోజు వాడకం ఎక్కువై భుతాపం ఎక్కువై పర్యావర అస్థిరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నవాస్తవాలను పారిశ్రామిక రైతాంగ వర్గాలతో పాటు తాగు నీటి నీ వాడటం లోను జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రైతులను ప్రకృతి వ్యవసాయం పై ద్రుష్టి సారించేలా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతికీ అనుగుణంగా సుస్థిర వ్యవసాయ పద్ధతులను పాటిస్తే యాబై శాతం నీటి అవసరాలను తగ్గించ వచ్చు అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాంతాల వారిగా సమతుల్యత వాతావరణం ప్రకారం పంటల సాగుకు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అతివృష్టి అనావృష్టి కి సైతం తట్టుకునే వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తి గత శ్రద్ద శారీరక శ్రమ తో ప్రకృతి సేద్యం చేసే రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం తో పాటు వారిని ఆర్థికంగా నిలదొక్కు కునేల ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉండాలి అన్నారు.



# కన్నుల పండుగగా వైభవంగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం

**హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** ఆమోదగిరి అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో కొలువై ఉన్న ఆనందవల్లి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు జరుగుచున్న తృతీయ పుష్కరోత్సవం, 36వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు, గోవర్ధన భట్టాచార్యుల పరివారంచే శ్రీనివాసుని కళ్యాణం చేసిన విధానం భక్తులను ఆకట్టుకున్నది. కళ్యాణం యొక్క విశిష్టత, గొప్పదనం, హైందవ మతంలో ఎన్నో విలువలతో కూడుకొని ఉన్న కళ్యాణ విధానం భక్తులకు శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు వివరింప చేశారు. కళ్యాణం అనంతరం దంపతుల మధ్య జరిగే పూల మాలల మార్పిడి, బంతులాట భక్తుల కోలాహలం మధ్య జరిగింది. ఈ కార్యక్రమం పద్మవిభూషణ్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతుల ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి, వేదపండితులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పుణ్య దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు దాదాపుగా 5000 మంది భక్తులకు అన్నదాన ఏర్పాటు చేశారు.

# నీటి సంరక్షణ ప్రతి పౌరుని హక్కు




**అల్వాల్, మార్చి 22 (జనంసాక్షి) :** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ విబిఆర్ గార్డెన్ లో అవగాహన కార్యక్రమం ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి నియోజకవర్గ పార్లమెంటరీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ హాజరై మాట్లాడుతూ నీటి యొక్క ప్రాముఖ్యత నీరు వృధా కాకుండా చూడడం నీటి సంరక్షణ బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని వర్షపు నీరును వృధా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉన్నదని తెలిపారు. నీటి సరఫరా వ్యవస్థలో లీకేజీలు లేకుండా చూసుకోవడం నీటిని కాలుష్యం బారిన పడకుండా కాపాడుకొనడం విరివిగా చెట్లను నాటడం భూగర్భ జలాలను పెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు. తదనంతరం భోగ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ ప్రయాణం వలన కాలుష్యం నుండి మనకు మనము ఆరోగ్యం సంరక్షించుకుందామని పెట్రోల్ ఆదా అవుతుందని సాధ్యమైనంత వరకు సైకిల్ ని వాడుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాణిక్య రెడ్డి, మల్లికార్జున గౌడ్, దండుగుల వెంకటేష్,అజయ్ రెడ్డి, గోపి, మల్లికార్జున యాదవ్, వర్మ, అజిత్ సాయి, సుజాత,పద్మిని, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీధర్పన్ పాఠశాల ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు

**అల్వాల్, మార్చి 22 (జనంసాక్షి) :** అల్వాల్ డివిజన్ వేణుగోపాల్ నగర్ శ్రీ దర్పన్ స్కూల్ ఎనిమిదవ వార్షికోత్సవములకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల బాలికల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు బాసటక నిలవాలని బలవంతపు విద్యను ప్రోత్సహించకూడదని వారికి సరి అయిన అవగాహన కల్పించాలని పాఠశాల యజమాన్యాన్ని కోరారు. పిల్లలు చేసిన డ్యాన్సులు ప్రేక్షకులను సంతోషపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సునీత రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ సాహూ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో చర్లపల్లి కార్యకర్తలు



**కాప్రా, మార్చి 22 (జనంసాక్షి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి శుక్రవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ నుండి బోయిన్‌పల్లి సమావేశ వేదిక వద్దకు భారీ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. 100 రోజుల కాంగ్రెస్ పాలనలో తీసుకొచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు ముందుకెళ్తున్నామన్నారు.

## ఏకే గోపాలన్‌కు ఘన నివాళులు



**కాప్రా, మార్చి 22 (జనంసాక్షి) :** స్వతంత్ర ఉద్యమ నేత, కమ్యూనిస్టు నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు ఏకే గోపాలన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కమలానగర్ లోని మేడ్చల్ మల్కాజ్గిరి సిపిఐఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిరావు, చంద్రశేఖర్, ఎన్ శ్రీనివాస్ లు ఏకే గోపాలన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఏకే గోపాలన్ కేరళ ప్రజా ఉద్యమాలలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. భారత స్వాతంత్ర పోరాటంలోనూ ఆ తర్వాత కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ ప్రజా ఉద్యమాలలో ప్రజలలో మమేకమై పోరాడారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ కాలంలో జైలులో ఉండే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారని అన్నారు. శ్రీమన్నారాయణ, శోభ, గౌసియా, లక్ష్మయ్య, పి బి చారి వెంకటేశ్వరరావు, ఉన్ని కృష్ణన్, జి శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# నిత్యవసరాల ధరలు విపరీతంగా పెంచారు

### పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి : మాధగోని



**ఇబ్రహీంపట్నం, మార్చ్22(జనంసాక్షి) :** నిత్యవసరాల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి దేశ ప్రజల నడ్డి విరిచిన బిజెపి పార్టీకి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంచాల మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో బిజెపి కేంద్రంలో అధికారంలో వస్తే నిత్యవసరాల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగకుండా నియంత్రిస్తాం అని మాయ మాటలు చెప్పిన బిజెపి పార్టీ నాయకులు కేంద్రంలో అధికారం చేపట్టి పది సంవత్సరాలు అవుతున్న నిత్యవసరాల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అన్నారు పెరిగిన ధరలు అదుపు చేయకపోగా కరోనా లాక్ డౌన్ సమయంలో ప్రస్తుతం ఉన్న నిత్యవసరాల ధరలు రెండింతలుగా పెంచి దేశ ప్రజల నడ్డి విరిసిన బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం అన్నారు .పెరిగిన నిత్యవసరాల ధరలతో మధ్యతరగతి కుటుంబాలు రోజు కూలి చేసి సంపాదించిన డబ్బులు నిత్యవసరాల సరుకులకు కూడా సరిపోకపోవడంతో ప్రజలు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా విపరీతంగా పెరిగాయి రోజు ప్రజలు వాడుకునే మొబైల్ ఫోన్ కొనాలంటే కనీసం 20వేల రూపాయలు ఉంటే గాని నాణ్యమైన మొబైల్ ఫోన్ కొనా లి గత కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో నిత్యవసరాల సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు ఇక ప్రజలు వాడుకునే ఇతర వస్తువులు. అదుపులో ఉండేవి బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయినా తర్వాత రెండింతలుగా పే రిగాయి అన్నారు.



### మానవత్వాన్ని చాటుకున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**మహేశ్వరం మార్చి 22 (జనంసాక్షి) :** మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ఆర్.కే. పురం కాలనీ రోడ్డు నెంబర్ - 4లో పి. శ్యామల దేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కై స్పెషల్ స్కూల్ (మానసిక బుద్ధి మాంద్యం గల విద్యార్థిని, విద్యార్థులు గల స్కూల్)కి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి నిర్వాహకులకు అక్షరాల ఇరవై అయిదు వెయ్యిలా (రూ. 25000) రూపాయలను చెక్కు రూపంలో విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, పెద్దవూర సైదులు, మాజీ సర్పంచ్ పాండు వంగాల శ్రీకాంత్ రెడ్డి, విజయ్, జహంగీర్, విప్లవ్, జగదీష్, శివ, స్కూల్ పర్యావేక్షకురాలు మాధవి రెడ్డి, టీచర్స్, జే. నిర్మల, యస్. వనజ, ఏ. సోనీ, మేఘమాలబి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ కొలెస్ట్రాల్ 'సఫాయికా స్పెషలిస్ట్' ప్రచారం

**ఖైరతాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** జెమిని ఎడి బుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, తమ ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌పై 'కొలెస్ట్రాల్ సఫాయి కా స్పెష లిస్ట్' పేరుతో ప్రభావ వంతమైన ప్రచారాన్ని ప్రారం భించినట్లు జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండి యా లిమిటెడ్‌లో సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్ర శేఖర రెడ్డి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయ న మాట్లాడుతూ లోపల నుండి కొలెస్ట్రాల్‌ను తొల గించటంలో సహాయపడే రైస్ బ్రాన్ ఆయిల్‌ను స్వీ కరించేలా వ్యక్తులకు అవగాహన కల్పించడానికి ఇది వారి కొనసాగుతున్న ప్రచార సిరీస్ 'రైస్ బ్రాన్ ఆయిల్ కరే అందర్ సే సఫాయ్'(రైస్ బ్రాన్ ఆయిల్ లోపల నుండి శుభ్రపరుస్తుంది)లో రెండవ ప్రకటన అన్నారు.

ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌లో 10 వేలకు పైగా పార్ట్స్ పర్ మిలియన్ ఒరైజనాల్‌తో పాటు సహజ యాంటీ ఆక్సిడెంట్లు అయిన టోకోఫెరోల్, టోకోట్రినాల్స్ వంటి పదార్థాలు ఉన్నందున ప్రతిరో జూ వంట కోసం ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌ని ఉప యోగించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజల కు తెలియజేయడం ఈ ప్రచారం లక్ష్యం అన్నారు. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహా య పడతాయన్నారు. చెడు కొలెస్ట్రాల్ స్థాయిల ను సమర్థవంతంగా తగ్గించడంతోపాటు మంచి కొలెస్ట్రాల్ పెరుగుదలను చురుకుగా ప్రోత్సహి స్తాయన్నారు. వినియోగ దారులకు వారి శ్రేయస్సు ను పెంచడానికి ఒక మార్గాన్ని అందిస్తాయన్నారు.

## విజయ పరంపరలతో విజయ హైస్కూల్ మరో ప్రభంజనం





**కాప్రా, మార్చి 22 (జనంసాక్షి) :** ప్రతిభా పాటవాలలో, విజయాల పరంపరలో తిరుగులేని ఏకైక విద్యా సంస్థ విజయ హైస్కూల్ కాప్రా అనేక ప్రభుత్వరంగ సంస్థలలో స్థిరపడిన విజయ స్కూల్ కాప్రా విద్యార్థులు మరో మైలు రాయిని అందుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేరుకోవడం విజయ హైస్కూల్ అందుకు పునాది కావడం మరో విశేషం. విజయ హైస్కూల్ లో చదివిన మరో విద్యార్థి ఏవి. సాయి రోహిత్ ఇటీవల భారత రక్షణ దళంలో అధికారిగా ఉన్నత స్థానం సంపాదించుకున్నారు. ఎన్. సిసి సి-యోగ్యతా పత్రాన్ని, ఎన్ సిసి లో ప్రత్యేక అధికారుల శిక్షణ సంస్థ అలహాబాదు వారు అధికారిగా నియామక పత్రాన్ని అందజేశారు. పాఠశాల ఆవరణలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సాయి రోహిత్ మాట్లాడుతూ తాను ఈ స్థాయిలో ఉండడానికి కారణం విజయ హైస్కూల్ వేసిన గట్టి పునాది అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండంట్ కొప్పునూరి రాజేశ్వర్ మాట్లాడుతూ.. సాయి రోహిత్ లాంటి విద్యార్థులు పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపక ను అందజేశారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఎన్ సిసి అధికారి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## పుడమి స్కూల్ పై తప్పుడు ప్రచారం సరికాదు

### ప్రిన్సిపాల్ భగత్ చంద్ర

**యాచారం ,మార్చి 22( జనం సాక్షి) :** పుడమి స్కూల్ పై చేస్తున్న తప్పుడు ప్రచారం సరియైనది కాదని ప్రిన్సిపల్ భగత్ చంద్ర అన్నారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో ఉన్న పుడమి స్కూల్ ప్రభుత్వ నిబంధనల మేరకే ఫీజులు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. స్కూల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజుల బకాయి ఉండడంతో తల్లిదండ్రులకు ఫోన్ చేసి అడిగిన మాట వాస్తవమేనని చెప్పారు.కానీ పాఠశాలలో విద్యార్థుల ఫీజు గురించి ఎటువంటి ఇబ్బందులు పెట్టలేదని వివరించారు మండల విద్యాశాఖ అధికారికి రాతపూర్వకంగా వివరణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు వస్తున్న ఆరోపణలపై పాఠశాలను సందర్శించి వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు.

## అనుమతులు లేని పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ఇబ్బందులు పడవద్దు

**యాచారం, మార్చ్ 22(జనంసాక్షి) :** అనుమతులు తీసుకొని స్కూల్లో తమ పిల్లలను చేర్పించి ఇబ్బందులు పడవద్దని ఎంఈఓ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా యాచారం మండల కేంద్రంలో శ్రీ చైతన్య స్కూలు పేరుతో అడ్మిషన్లు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ స్కూలుకు ఎలాంటి అనుమతులు లేవని గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శ్రీ చైతన్య పై విద్యాశాఖ నుండి చట్టపరమైన చర్యలు తీసుకొననున్నట్లు తెలిపారు.

# హస్తమించిన కిరణమా.. మూగబోయిన ప్రజా గొంతుక

## జవహర్ నగర్‌లో ముగిసిన అంత్యక్రియలు



**జవహర్‌నగర్ (జనంసాక్షి) :** ప్రజా గొంతుక మూగబోయింది. నిత్యం ప్రజా సమస్యలపై తన గొంతుతో గళమెత్తిన కామ్రేడ్ కిరణ్ హస్తమించాడు. తన మాటలతో ప్రజా ఉద్యమాలకు ఊపు
తెచ్చిన ఆ గొంతు శాశ్వతంగా మూగబోయింది. ఆటో డ్రైవర్ల హక్కుల కోసం పోరాడుతున్న ఆటో అండ్ మోటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకుడు. ఐఎఫ్‌ఎయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వి. కిరణ్ గురువారం సాయంత్రం అనారోగ్యంతో జవహర్ నగర్ లోని తన నివాసంలో కన్నుమూశారు.

**బతుకు దెరువు కోసం వలసవచ్చి...**

నిజామాబాద్లోని సారంగాపూర్ గ్రామానికి చెందిన కిరణ్ జవహర్ నగర్ లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. కిరణకు భార్య గంగమ్మ, కూతరు మహేశ్వరీ, కుమారుడు నరేష్ ఉన్నారు.
చిన్నతనం నుంచి ప్రజల హక్కుల కోసం పోరాడే కిరణ్ 1997లో ఆటో యూనియన్ ప్రారంభించి ఆటో డ్రైవర్ల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశాడు. జవహర్ నగర్ లో నివసించే గుడిసెవాసులకు అండగా ఉండి ఎంతో మందికి గూడు కల్పించిన పోరాటయోధుడు. నిరుపేదల ఇండ్ల స్థలాల కోసం ఆటో డ్రైవర్ల హక్కుల కోసం ప్రభుత్వాలను తన గళంతో ప్రశ్నించి హక్కులను సాధించిన ఘనత కిరన్దని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**నివాళులర్పించిన ప్రజా సంఘాల నేతలు**

అనారోగ్యంతో మృతి చెందిన కిరణ్ మృతదేహానికి పలువురు ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య, సీపీఐ(ఎంఎల్) నాయకురాలు అనురాధ. ఐఎఫ్‌ఎయూ నాయకుడు షేక్షావలీ, పీడీఎం నాయకులు చంద్రమౌళి, జాన్, బాలనర్సింహా, ఎఐటీయూసీ రాష్ట్ర నాయకులు, పీడీఎం, సీపీఐ, ఆటో యూనియన్ నాయకులు, స్థానిక ప్రజాలు పాల్గొని నివాళులర్పించారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిందితుల అరెస్ట్

**రాజేంద్రనగర్, మార్చి 22 (జనంసాక్షి) :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తనిఖీ లో భాగంగా అక్రమంగా మూడు బెల్ట్ షాపులను నిర్వహిస్తున్న ముగ్గురు నిందితుల నుండి సుమారు 31. 74 లీటర్ల మద్యం ని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అక్రమంగా మద్యం నిర్వహించి విక్రయిస్తే కేసులు నెంబర్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కౌన్సిలర్ శంకర్ నాయక్‌కు సన్మానం



**కొడంగల్ మార్చి22(జనం సాక్షి):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొడంగల్ పట్టణ కేంద్రంలో మక్కా మజీద్ లోని మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ లు ముస్లింల ఆచారం ప్రకారం ఉపవాస దీక్ష విరమించే ముందు కౌన్సిలర్ శంకర్ నాయక్ కు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి ఉపవాస దీక్ష విరమించారు.

# అల్లీకోల్ తాండలోని ఫాంహౌస్‌లో మంటలు



**శంషాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని అల్లీ కోల్ తండాలో అర్ధరాత్రి ఘటన, ఓ ఫామ్ హౌస్ లో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో చెల్లరేగిన మంటలు, విషయం తెలుసుకున్న గ్రామస్తులు యువకులు ఫామ్ హౌస్ లో మంటలు రావడంతో వెంటనే అక్కడికి చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను ఆర్పె ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో ఫామ్ హౌస్ లోని పలు సామాగ్రి దగ్ధం. ప్రాణ నష్టం జరగకపోయిన అస్థి నష్టం జరిగినట్లు సమాచారం.

# అరిస్టాటిల్ పి.జి. కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులు



**మొయినాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** శుక్రవారం టెక్స్ అకాడమీ ద్వారా, ఎం.బి.ఎ. డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులు గల విద్యార్థుల కోసం ఆన్లైన్ ద్వారా పోటీ పరీక్షను నిర్వహించింది. డిగ్రీ చదువుతున్న వడ్ల మానస , గోరకంటి మధుకర్ ఎంపికైనందుకు చైర్మన్ లయన్ కె.కృష్ణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.అరిస్టాటిల్ పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ డా.లోకసాని శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు ఉచిత కోర్సులు, ఉద్యోగాలకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల సంకేతిక వికాసానికై ఖచ్చితంగా సహాయపడతాయన్నారు. కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని మోహన్ దాస్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ తెలిపారు.కళాశాల ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి డా.ఎస్. దీప్తి ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులకు కోర్సులు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్, యాజమాన్యానికి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మరింగంటి నంద కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నంద కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముగిసిన ఎల్లా కొండ పార్వతి పరమేశ్వరుని జాతర మహొత్సవం

**వికారాబాద్ రూరల్ మార్చ్ 22 (జనం సాక్షి) :** అంగరంగ వైభవంగా త్రయోదశి నాగవల్లి కార్యక్రమంతో ఎల్లకొండ పార్వతీ పరమేశ్వరుల జాతర మహొత్సవం భక్తిశ్రద్ధలతో వేలాది భక్తుల పూజలు అందుకొని శనివారం జాతర మహొత్సవం ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు జరిగింది గత శుక్రవారం ప్రారంభమైన జాతర మహొత్సవం 9 రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించి తుదిఘట్టం త్రయోదశి నాగవల్లి కార్యక్రమంలో ముగించాను మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభమైన జాతర మహొత్సవం ప్రతినిత్యం వివిధ కార్యక్రమాల ద్వారా పూజలు అందుకున్న పార్వతి పరమేశ్వర స్వామికి దూర ప్రాంతాల భక్తులు వేలాది సంఖ్యలో హాజరయ్యారు శివనామస్మరణతో ఎల్లకొండ గ్రామం మారుమోగింది ఆలయ అర్చకులు మడుపతి శ్రీశైలం స్వామి మడుపటి శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో పూజారుల బృందం ప్రతినిత్యం పూజలు నిర్వహించారు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎల్లకొండ గ్రామం అంతా సంతోషకర వాతావరణం లో మునిగిపోయింది ఎల్లా కొండ పార్వతి పరమేశ్వరునికి శ్రీశైలం తర్వాత తెలంగాణలో పుణ్యక్షేత్రము ఉందంటే అది ఎల్లా కొండ మాత్రమేనని చరిత్రలో వేద పండితులు చెబుతున్నారు ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మల్కాజిగిరిలో పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలి

### ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి



**ఎల్బీనగర్, మార్చి 22 (జనం సాక్షి) :** పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత–మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి . మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జ్ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన బోయినపల్లి జయ లక్ష్మి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సన్నాహక సామావేశం లోఎల్. బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించామో.. అదే విధంగా ప్రస్తుత పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత–మహేందర్ రెడ్డి ని గెలిపించి ఈ దొంగ బిఆర్ఎస్, బిజెపి పార్టీ లకు సరైన బుద్ది చెప్పాలి అని కోరారు...అదేవిధంగా మహిళాల అభివృద్ధి అభ్యున్నతి ద్రుష్టి లో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలకు చేసే మేలును గుర్తుపెట్టుకొని నేడు మహిళా మణి గా మన అభ్యర్థి గా మన ముందుకు వచ్చిన సునీతమ్మ గారిని ఆధరించి అభిమానించి గెలిపించవల్సిందిగా విజ్ఞప్తి చేసారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పార్టీ అధ్యక్షులు, హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రంగారెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి కళ్లెం నర్సింహా రెడ్డి ఎల్. బి నగర్ నియోజకవర్గ నాయకులు కృపాకర్ రెడ్డి, శ్యామల్ రెడ్డి, పుల్లయ్య, పార్లమెంట్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్థంభ యంత్ర ప్రతిష్ఠ



**ఎల్బీనగర్, మార్చి 22 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం పుష్కర బ్రహ్మోత్సవాలు సందర్భంగా మూడవ రోజు ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత, శ్రీ రమాలక్ష్మి అమ్మవార్లకు, ధ్వజస్థంభ యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు. శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు గారి ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి మరియు రాజ్దేశ్ పాండ్ పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు జరుగును. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, దేవాలయ ధర్మకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతాఉన్నవి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, సుంకరి రమేష్ గౌడ్, నిర్మలేష్ గుప్తా, హరి కృష్ణ గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే ప్రతిఓక్కరికి గుర్తింపు

## ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా కల్వ సుజాత ఘనంగా సన్మానించిన యాలాల కాంగ్రెస్ శ్రేణులు



**తాండూరు మార్చి 22(జనంసాక్షి)** పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు కల్వ సుజాతకు రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమించడం పట్ల వికారాబాద్ జిల్లా యాలాల మండలం కాంగ్రెస్ శ్రేణులు ఆమెను ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో ని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సన్మాన సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగానే యాలాల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అయ్యాగాళ్ళ భీమయ్య, నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్, రమేష్ దేవగారి, ఎంపీటిసి దేవగారి రాములు, పెండ్యాల ప్రభాకర్ తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కల్వ సుజాత కి దక్కడం పట్ల వారు సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టినారని.. అనంతరం రాష్ట్ర స్థాయి మహిళా కాంగ్రెస్ విభాగంలో పదవుల్లో, పీసీసీ అధికార ప్రతినిధిగా కొనసాగారని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కల్వ సుజాతకు కేటాయించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సమాజం సభ్యులు తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

## కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, మార్చి 22 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ గ్రామంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు సమతా ప్రకాష్ గారి అధ్యర్యంలో ఏర్పాటు చేసిన మహిళా కాంగ్రెస్ విస్తృత సాయి సమావేశం మరియు పార్టీ కార్యాలయ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా కేఎల్ఆర్ గారు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత హరినాద్ రెడ్డి గారు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... మహిళల శ్రేయస్సు కోసం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అభయ .అస్తం ద్వారా వడ్డీ లేని రుణాలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగప్ప



**తాండూరు మార్చి 22(జనంసాక్షి)** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు నాగప్ప పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మండలం యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా కోటబాస్పల్లి ఇంద్ర,టి.భరత్ కిషోర్,జె హరికృష్ణ,కె సాయిలు,గోవర్ధన్ గౌడ్ లకు అవకాశం కల్పించడం జరిగింది. అదేవిధంగా వీరితో పాటు మరికొందరికి జనరల్ సెక్రటరీ మరియు మెంబర్లుగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు నాగప్ప మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తాండూరు మండలం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా యువజన కాంగ్రెస్ పనిచేయాలని సూచించారు, ప్రతి పక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా తిప్పికోట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కె.జగదీష్ మిట్ట బాస్పల్లి, యువ నాయకుడు పురుషోత్తం, రాజశేఖర్ పలు గ్రామాల యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.



# చెరువులో మహిళ మృతదేహం లభ్యం

**దౌల్తాబాద్ మర్చి 22(జనంసాక్షి) :** దౌల్తాబాద్ మండలంలోని పెద్ద చెరువులో మహిళ మృద్దేహం లభ్యం ఈ సందర్భంగా దౌల్తాబాద్ ఎస్సై శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ లోని తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆశమ్మ (వయసు)45 సం" అనే మహిళ దౌల్తాబాద్ పెద్దచేరువులో శుక్రవారం రోజున మధ్యాహ్నం శవమై తేలింది. ఎస్సై శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఆమె చిన్న వయసులోనే భర్తను కోల్పోవడంతో మానసిక స్థితి బాగోలేక బుధవారం ఇంటి నుండి వెళ్ళింది. శుక్రవారం దౌల్తాబాద్ పెద్ద చెరువులో అనుమానాస్పదంగా చెరువులో మృతదేహం దొరకడంతో పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు తల్లి ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.





# ప్రియాంక స్కూల్ ముందు ఏబీవీపీ నాయకుల ధర్నా

**ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( జనంసాక్షి ) :** ఇబ్రహీంపట్నం ప్రియాంక హైస్కూల్ లో ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నటువంటి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఇబ్రహీంపట్నం నగర కార్యదర్శి రుద్రపల్లి మహేందర్ కోరారు. శుక్రవారం ప్రియాంక స్కూల్ ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫీజుల కోసం విద్యార్థులను వేధించడం సరైనది కాదన్నారు. వెంటనే ప్రియాంక స్కూల్ యాజమాన్యం విద్యార్థులపై వేధింపులను ఆపాలన్నారు. ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ధర్నాకు దిగొచ్చిన స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి నవీన్, నాయకులు పవన్, చరణ్, అనిల్, సురేందర్, కార్తీక్, శ్రీకాంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు మార్చి 22(జనంసాక్షి) :** పలు శుభకార్యక్రమాలలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని గగ్రాని గార్డెన్స్, సల్ల గార్డెన్, భవాని ఫంక్షన్ హల్, ఎన్.ఎం ఫంక్షన్ హల్, వైట్ ప్యాలస్ లో జరిగిన పలు వివాహా వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని దివాకర్ రెడ్డి కూతుర్ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అయాకార్యక్రమాలలో కుటుంబ సభ్యులు, బందుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.